GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 305 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | ఆదివారం 11.05.2025 | పేజీలు : 3

## కర్రెగుట్టలో ఆపరేషన్ కగార్‌కు బ్రేక్

### సరిహద్దుల్లోకి సీఆర్పీఎఫ్ జవాన్లు

**టి మీడియా, మే 10, ఢిల్లీ :** కర్రెగుట్టలో ఆపరేషన్ కగార్‌కు బ్రేక్ పడింది. భారత్-పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొనేందుకు సీఆర్పీఎఫ్ బలగాలను దశలవారీగా వెనక్కి రప్పిస్తున్నారు అధికారులు. సీఆర్పీఎఫ్ జవాన్లను ఆదివారం సాయంత్రంలోగా హెడ్క్వార్టర్స్‌కు చేరుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో పామునూరు, ఆలుబాక, పెద్దగుట్ట నుంచి బలగాలు వెనక్కి మళ్లుతున్నాయి. కాగా ఛత్తీస్‌గఢ్ వైపు ఆపరేష్ కగార్ యథావిధిగా కొనసాగనున్నట్లు సమాచారం.








# కాల్పుల విరమణ ప్రకటించిన భారత్

- మే 12న పాక్‌తో చర్చలు
- భారత డీజీఎంఓకు కాల్ చేసిన పాక్ డీజీఎంఓ

**టి మీడియా, మే 10, ఢిల్లీ :** భారత్, పాకిస్థాన్ మధ్య పూర్తిస్థాయి తక్షణ కాల్పుల విరమణకు అంగీకారం కుదిరింది. ఇరుదేశాలు శనివారం రోజు పరస్పరం చర్చించుకొని దీనిపై ఏకాభిప్రాయానికి వచ్చాయి. ఈ చర్చల కోసం ఈరోజు మధ్యాహ్నం 3.35 గంటలకు పాకిస్థాన్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ) నుంచి భారత డీజీఎంఓకు ఫోన్ కాల్ వచ్చింది. కాల్పుల విరమణ అంశంపై ఇద్దరూ చర్చించుకున్నారు.

భారత్, పాకిస్థాన్ డీజీఎంఓల స్థాయిలో కాల్పుల విరమణ గురించి చర్చలు జరిగాయి. ఇరుపక్షాలు భూమి, గాలి, సముద్రంలో కాల్పుల విరమణ పాటించాలని నిర్ణయించుకున్నాయి. ఈ రోజు సాయంత్రం 5 గంటల నుంచే కాల్పుల విరమణ అమల్లోకి వచ్చింది. కాల్పుల విరమణకు సంబంధించి ఇరుదేశాలు నిర్దిష్ట నిబంధనలను నిర్దేశించుకున్నాయి. భారత్, పాక్ డీజీఎంఓలు మళ్లీ మే 12న మధ్యాహ్నం 12 గంటలకు సంప్రదింపులు జరుపుతారు"

– విక్రమ్ మిస్రి, భారత విదేశాంగ శాఖ కార్యదర్శి

### సైనిక చర్యలు ఆపాలని నిర్ణయించాం

"కాల్పుల విరమణ అంశంపై ఇవాళ భారత్, పాకిస్థాన్?లు ఒక అవగాహనకు వచ్చాయి. ఇరుదేశాలు కాల్పులు, సైనిక చర్యలను ఆపాలని నిర్ణయించాయి. భారత్ మొదటి నుంచీ ఉగ్రవాదంపై పోరు సలుపుతోంది. ఇకపైనా అదే విధానాన్ని కొనసాగిస్తుంది"

– ఎస్.జైశంకర్, భారత విదేశాంగ శాఖ మంత్రి

### ట్రంప్ ప్రకటన చేసిన కాసేపటికే

మేం మధ్యవర్తిత్వం వహించాం. భారత్, పాకిస్థాన్?లు పూర్తిస్థాయి తక్షణ కాల్పుల విరమణకు అంగీకారం తెలిపాయి. మా ప్రయత్నం ఫలించింది. భారత్, పాకిస్థాన్‌లకు అభినందనలు" అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటన చేశారు. ఆయన ఈ ప్రకటన చేసిన కాసేపటికే కాల్పుల విరమణను ధ్రువీకరిస్తూ భారత విదేశాంగ శాఖ నుంచి అధికారిక ప్రకటన వెలువడం గమనార్హం. అయితే కాల్పుల విరమణకు సంబంధించిన చర్చలను భారత్, పాక్‌లు సొంతంగా నిర్వహించుకున్నాయని భారత అధికార వర్గాలు చెప్పడం గమనార్హం.

### కాల్పుల విరమణకు అంగీకరించాం: పాకిస్థాన్

పూర్తిస్థాయి తక్షణ కాల్పుల విరమణకు భారత్, పాకిస్థాన్‌లు అంగీకరించాయి. మేం సదా శాంతిభద్రతలకు ప్రాధాన్యత ఇచ్చాం. అయితే పాకిస్థాన్ సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రత విషయంలో రాజీపడం" అని పాకిస్థాన్ డిప్యూటీ ప్రధాని, విదేశాంగ శాఖ మంత్రి ఇషాక్ దర్ వెల్లడించారు.

తటస్థ వేదికలో చర్చలు: మార్కో రూబియో "భారత్, పాకిస్థాన్‌లు పూర్తిస్థాయి తక్షణ కాల్పుల విరమణపై సయోధ్యను కుదుర్చుకున్నాయి. ఇరుదేశాలు వివిధ అంశాలపై ఏదైనా ఒక తటస్థ వేదికలో చర్చలు జరిపేందుకు అంగీకారం తెలిపాయి. శాంతి మార్గం దిశగా భారత ప్రధాని మోదీ, పాక్ ప్రధాని షాబాజ్ షరీఫ్‌లు నిర్ణయం తీసుకోవడం చాలా గొప్ప విషయం. అది వారి రాజనీతిజ్ఞతకు అద్దంపడుతుంది" అని అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో కొనియాడారు.భారత్, పాక్ మధ్య సయోధ్యను కుదిర్చేందుకు అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్, నేను కలిసి గత 48 గంటల్లో ఎంతో మంది భారత్, పాక్ అధికారులతో చర్చించాం. భారత ప్రధాని మోదీ, పాక్ ప్రధాని షాబాజ్ షరీఫ్, భారత విదేశాంగ మంత్రి జైశంకర్, పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్, భారత ఎన్ఎస్ఏ అజిత్ ఢోబాల్, పాకిస్థాన్ ఎన్ఎస్ఏ ఆసిమ్ మాలిక్‌లతో మాట్లాడాం. మా ప్రయత్నం ఫలించి కాల్పుల విరమణకు భారత్, పాక్ ఓకే చెప్పాయి" అని రూబియో తెలిపారు.



# జమ్ముకశ్మీర్‌లో పేలుళ్లు

### ప్రభుత్వ అధికారి సహా ఐదుగురు మృతి

**టి మీడియా, మే 10, ఢిల్లీ ::** భారత్– పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్నాయి. పాకిస్థాన్ సరిహద్దుల్లో కాల్పులే కాకుండా డ్రోన్లతో దాడులు చేస్తోంది. ఈ దాడుల్లో జమ్ముకశ్మీర్ ప్రభుత్వ అధికారితో సహా ఐదుగురు మృతి చెందారు. దీనిపై జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి కూడా స్పందించారు. మరోవైపు శ్రీనగర్, పఠాన్‌కోట్ ప్రాంతాల్లో పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. పాక్ దాడులకు ప్రతీగా ఆ దేశానికి చెందిన మూడు వైమానిక స్థావరాలపై భారత్ విరుచుకుపడనట్లు సమచారాం. పాక్ జరిపిన దాడుల్లో జమ్ముకశ్మీర్‌కు అడిషనల్ డిప్యూటీ కమిషనర్ రాజ్‌కుమార్ థప్పా మృతి చెందారు. రాజౌరి పట్టణంలో ఉంటున్న ఆయన ఇంటిపై పాక్ ఫిరంగులు పడటం వల్ల ఆయన ప్రాణాలు కోల్పోయారు. రాజ్‌కుమార్ జిల్లా డెవలప్‌మెంట్ కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ ఘటనలో రాజ్‌కుమార్‌తో సహా ఐదుగురు మృతి చెందారు. పలువురికి గాయాలయ్యాయి. ఈ ఘటనపై జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నిబద్ధత కలిగిన ఓ ఆఫీసర్‌ను మనం కోల్పోయామని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'ఒక్కరోజు ముందే ఆన్ లైన్



సమావేశంలో రాజ్‌కుమార్ పాల్గొన్నారు. ఇంతలోనే ఈ ప్రమాదం జరగడం బాధాకరం. రాజౌరిని లక్ష్యంగా చేసుకున్న పాక్ జరిపిన దాడుల్లో రాజ్‌కుమార్ మృతి చెందారు. ఈ విషయంపై స్పందించేందుకు మాటలు రావడం లేదు' అని ఒమర్ అబ్దుల్లా స్పందించారు.

### శ్రీనగర్‌లో పేలుళ్ల శబ్దాలు

శనివారం వేకువజామున కూడా భారత్‌పై పాకిస్థాన్ సైన్యం దాడులకు దిగింది. శ్రీనగర్ సహా పరిసర ప్రాంతాలపై పాకిస్థాన్ దాడులకు పాల్పడుతుండటం వల్ల సర్ఫేస్ టూ ఎయిర్ క్షిపణి వ్యవస్థలను భారత్ అప్రమత్తం చేసింది. పాక్ దాడులను భారత్ సమర్ధంగా తిప్పికొడుతోంది. విమానాశ్రయం సహా కీలక ప్రదేశాల వద్ద ఈ ఉదయం పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. శ్రీనగర్ అంతటా అధికారులు సైరన్లు మోగించి ప్రజలను అప్రమత్తం చేశారు. శ్రీనగర్‌లో సహా లోయ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. భారత్‌పై డ్రోన్లను ప్రయోగించిన పాకిస్తాన్ పోస్టులు, ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను భారత సైన్యం ధ్వంసం చేసిందని రక్షణ వర్గాలు తెలిపాయి. అటు పఠాన్‌కోట్ జిల్లాలో పేలుడు వంటి శబ్దాలు వినిపించాయి. ఉదయం 5గంటల సమయంలో ఈ శబ్దాలు వినిపించినట్లు సమాచారం.

### పాక్ వైమానిక స్థావరాలపై దాడి

పాక్‌లోని మూడు వైమానికి స్థావరాలపై భారత్ దాడి చేసినట్లు ఆ దేశ సైనిక ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరిఫ్ చౌదురి వెల్లడించారు. పాక్ సైన్యం హెడ్‌క్వార్టర్ ఉన్న రావల్పిండి చక్లాలలోని నూర్‌ఖాన్, చక్వాల్‌లోని మురీద్, జాంగ్ జిల్లా షోర్కోట్‌లో ఉన్న రఫీకి వైమానిక స్థావరాల్లో పేలుళ్లు జరిగినట్లు సమాచారం. వీటికి సరైన రీతిలో ప్రతిస్పందిస్తామని పాక్ సైన్యం పేర్కొంది. ఇక భారత్‌పై దాడులకు 'ఆపరేషన్ బున్యాన్ ఉన్ మర్సూస్' (బలమైన పునాది) అనే పేరు పెట్టింది. ఈ దాడులపై భారత వాయుసేన, సైన్యం నుంచి ఎటువంటి ప్రకటన ఇప్పటి వరకు వెలువడలేదు.

## ఆర్మీలో చేరతారా ?

### వార్త హల్ చల్



**టీమీడియా,మే10 ,అమరావతి :** భారత్-పాక్ ఉద్రిక్తతల వేళ ఆర్మీలో చేరతారా? నోటిఫికేషన్ వచ్చింది అంటూ సోషల్ మీడియాలో ఓ ప్రచారం వైరలవుతోంది. అదిగో పులి.. అంటే ఇదిగో తోక.. అన్న చందంగా ఇంతలో ఈ వార్త కాస్తా సోషల్ మీడియాలో తెగ హల్ చల్ చేసింది. ప్రాదేశిక (టెర్రిటోరియల్) సైన్యంలో చేరాలంటూ సాధారణ పౌరులకు ఆహ్వానం పలికినట్టు ప్రచారం జరుగుతోంది. అంతేకాదు.. దరఖాస్తులను ఆహ్వానిస్తూ ఇండియన్ ఆర్మీ నోటిఫికేషన్ విడుదల చేసిందని కూడా పెద్ద ఎత్తున వైరల్ అవుతోంది. దీనిలో 18 ఏళ్ల నుంచి 42 ఏళ్లలోపు వారికి అవకాశం ఉంటుందని, విద్యార్హత డిగ్రీ, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, ఆదాయం కలిగి ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని కూడా పేర్కొన్నారు. కానీ.. ఆర్మీ వెబ్ సైట్‌లో కానీ.. ఆర్మీ అధికారులు కానీ.. ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటనా విడుదల చేయలేదు. ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రజల మూడ్‌ను తమవైపు తిప్పుకోవడానికి, భారత దేశ ఆర్మీ పాటవం సరిపోవడం లేదన్న ప్రచారం చేసేందుకు జరుగుతున్న కుయుక్తి ప్రచారంగా ప్రభుత్వం పేర్కొంది. ఇక టెర్రిటోరియల్ ఆర్మీ వ్యవహారానికి వస్తే.. సైనిక అధికారులను ఏటా రెండు సార్లు రిక్రూట్ మెంట్ చేసుకుంటారు. ఇది సాధారణ ప్రక్రియ. దీనికి ప్రత్యేకంగా ఇచ్చే వేతన, భత్యాలు ఉండవు. అవసరమైనప్పుడు పిలిచి.. భోజనం పెట్టి.. గౌరవార్ధసేవలను వినియోగించుకుంటారు. దీని ప్రకారం.. ఈ ఏడాది మార్చి 26 నే టెర్రిటోరియల్ రిక్రూట్‌మెంటు కోసం ఆర్మీ ప్రకటన ఇచ్చింది. అయితే.. దీనిని లేటెస్టు రిక్రూట్ మెంటు అంటూ.. ప్రచారం చేస్తున్నారు.

# పాక్ ఎయిర్ బేస్‌లు ధ్వంసం చేశాం

### విదేశాంగశాఖ, మిలిటరీ ప్రెస్ కాన్ఫరెన్స్

**టి మీడియా, మే 10, ఢిల్లీ బ్యూరో:** పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోందని విదేశాంగ, రక్షణ శాఖ అధికారులు తెలిపారు. దాడులతో పాకిస్థాన్ ఉద్రిక్తతలు పెంచుతోందని, భారత సైన్యం సమర్థంగా తిప్పుకొడుతోందని వివరించారు. భారత్-పాక్ నెలకొన్న ఉద్రిక్తతలపై శనివారం విదేశాంగశాఖ, మిలిటరీ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. దీనిలో విదేశాంగశాఖ ప్రతినిధి విక్రమ్ మిస్రీ, సైన్యానికి చెందిన కర్నల్ సోఫియా ఖురేషీ, వాయుసేనకు చెందిన వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ పాల్గొన్నారు.పశ్చిమ సరిహద్దుల్లో పాక్ నిరంతరం దాడులు చేస్తోందని కర్నల్ సోఫియా ఖురేషీ తెలిపారు. డ్రోన్లు, దీర్ఘశ్రేణి ఆయుధాలు, లాయిటరింగ్ మ్యూనిషన్, ఫైటర్ జెట్లతో భారత మిలిటరీ స్థావరాలపై పాకిస్థాన్ దాడులు చేస్తోంది. వాటిల్లో చాలా వరకు భారత్ తిప్పికొట్టింది. కానీ, 26 చోట్ల పాక్ డ్రోన్లతో దాడులు చేసింది. అవి ఉధంపుర్, భుజ్, పఠాన్‌కోట్, భటిండా వాయుసేన స్థావరాల్లో పడ్డాయి. పలువురు సిబ్బందిని గాయపడ్డారు. తెల్లవారుజామున 1.40 సమయంలో పాక్ హైస్పీడ్ మిసైల్స్‌తో పంజాబ్‌లోని వాయుసేన స్థావరాలు, శ్రీనగర్, అవంతిపుర, ఉధంపుర్‌లో వైద్య కేంద్రాలపై దాడులకు దిగింది. కచ్చితంగా ఇది రెచ్చగొట్టే చర్యే' అని సోఫియా అన్నారు.పాక్? చర్యలకు ప్రతిస్పందిస్తూ, భారత దళాలు పాక్‌లోని మిలిటరీ స్థావరాలు, రాడార్లు, కమాండ్ కంట్రోల్ సెంటర్లు, రాడార్లపై దాడులు చేసిందని సోఫియా తెలిపారు. వీటిల్లో రఫీకీ, మురిద్, చక్లాల, రహీమ్ యార్ ఖాన్, సుక్కుర్, చునియాన్ స్థావరాలున్నాయని అన్నారు. ఫైటర్ జెట్లతో అత్యంత కచ్చితంగా లక్ష్యాలు ఛేదించే ఆయుధాలు వాడి ఈ దాడులు నిర్వహించామని, పస్రూర్‌లో రాడార్ కేంద్రం, సియాల్‌కోట్‌లోని ఏవియేషన్ బేస్‌ను ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. ఈ దాడుల సందర్భంగా పౌరులు ప్రాణాలు పోకుండా చాలా జాగ్రత్తలు తీసుకొన్నామని చెప్పారు. ఇదే అంశాన్ని వ్యోమికా సింగ్ అంతర్జాతీయ మీడియా కోసం ఆంగ్లభాషలో తెలిపారు. భారత స్థావరాలు సురక్షితంగా ఉన్నాయని టైమ్ స్టాంప్‌లున్న వీడియోలు, ఫొటోలను ప్రదర్శించారు.పాకిస్థాన్ కావాలనే రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోందని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. పంజాబ్‌లోని ఎయిర్‌బేస్‌పై పాక్ హైస్పీడ్ మిస్సైల్స్‌తో దాడి చేసిందని చెప్పారు. పాక్‌లోని గురుద్వారాలపై భారత్ దాడి చేసిందనేది అవాస్తవమన్నారు. అఫ్గానిస్థాన్‌పైన భారత్ మిస్సైల్ ప్రయోగించిందనేది వాస్తవం కాదని విక్రమ్ మిస్రీ స్పష్టం చేశారు. మరోవైపు భారత S-400 వ్యవస్థను ధ్వంసం చేసినట్టు పాకిస్థాన్ చేసిన ప్రచారంలో వాస్తవం లేదని వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ తెలిపారు. సూరత్‌గఢ్ సిర్సాలోని వైమానిక స్థావరాలను నాశనం చేసినట్టు పాక్ చేసిన ప్రచారంలో నిజం లేదన్నారు. పాకిస్తాన్ వ్యాప్తి చేస్తున్న ఈ తప్పుడు వాదనలను తోసిపుచ్చారు.



### అట్టహాసంగా ప్రారంభమైన

# మిస్ వరల్డ్ పోటీలు..

### ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన క్రిష్టినా పిస్కోవా

**టీ. మీడియా, మే10 ,హైదరాబాద్, మే 10:** హైదరాబాద్ వేదికగా 72వ మిస్ వరల్డ్ పోటీలు శనివారం (మే 10) సాయంత్రం 6 గంటలకు అట్టహాసంగా ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ పాటతో ప్రపంచ సుందరి పోటీలు ప్రారంభమైనాయి. గచ్చిబౌలి వేదికగా కన్నుల పండుగ ఓపెనింగ్ కార్యక్రమం జరిగింది. 110 దేశాల కంటెస్టెంట్ల పరిచయ కార్యక్రమం ఈ రోజు జరిగింది. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఇక మిస్ వరల్డ్ వేదికపై ప్రత్యేక ఆకర్షణగా మిస్ వరల్డ్ 2024 క్రిష్టినా పిస్కోవా నిలిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఎస్ రామకృష్ణారావు, బీజేపీ జితేందర్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ఇతరులు హాజరైనారు.కాగా భారత్ పాకిస్తాన్ మధ్య యుద్ధం కొనసాగుతున్న వేళ మిస్ వరల్డ్ పోటీలకు సీఎం రేవంత్ రెడ్డి దూరం ఉన్నారు. ఆయన ఈ రోజు మిస్ వరల్డ్ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరుకావల్సి ఉండగా చివరి నిమిషంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇక మిస్ వరల్డ్ పోటీలు మే 10 నుంచి మే 31 వరకు దాదాపు 22 రోజుల పాటు జరగనున్నాయి. హైదరాబాద్ మహానగరం తొలిసారి మిస్ వరల్డ్ పోటీలకు అతిథ్యమిస్తోంది. దాదాపు 120 దేశాలకు చెందిన సుందరీమణులు ఈ పోటీల్లో పాల్గొనవల్సి ఉండగా.. ఇప్పటి వరకు 111 మంది అందగత్తెలు మాత్రమే మహా నగరానికి చేరుకున్నారు. కాగా వరుసగా రెండోసారి ఈ పోటీలు భారత్‌లోనే జరుగుతుండటం విశేషం. గతేడాది మిస్ వరల్డ్ 71వ ఎడిషన్ పోటీలు ముంబైలో జరిగాయి.



# గెలుపు ఓటములను సమానంగా చూడాలి

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**టీ మీడియా, మే 10, వనపర్తి బ్యూరో :**

పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న శ్రీ భూ సమేత శ్రీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవ కార్యక్రమం ఉమ్మడి తెలుగు రాష్ట్ర స్థాయి కబడ్డీ ప్రారంభోత్సవ కార్యక్రమాలు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆలయంలో జరుగుతున్న ఉత్సవాలకు హాజరైన జిల్లా ఎస్పీ ని దేవాలయ అర్చకులు సంప్రదాయ బద్ధంగా పూర్ణ కుంభంతో స్వాగతం పలికి స్వామివారికీ పూజా కార్యక్రమం నిర్వహించి ఎస్పీని సన్మానించారు. ఉత్సవాలను ప్రశాంతంగా భక్తి ప్రపత్తులతో జరుపుకోవాలని ఆయన ప్రజలను కోరారు. సాంప్రదాయ నృత్యాలతో భక్తులను అలరించిన మహిళలను అభినందించి 2వేల నగదు బహుమానం అందజేశారు అనంతరం ఉమ్మడి తెలుగు రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం టాస్ వేసి ఇరుజట్ల క్రీడాకారులను కరచాలనం చేసి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఏ ఆటలోనైనా గెలుపు ఓటములు సహజమని వాటిని సమానంగా స్వీకరించాలని క్రీడాకారులకు సూచించారు.క్రీడల్లో పాల్గొనడం ద్వారా మానసిక వికాసం, మనోధైర్యం, దేహదారుఢ్యం పెంచుకోవచ్చని అయితే ఆటల్లో ప్రతి ఆటగాడు తన క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని కబడ్డీ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించి తెలంగాణ రాష్ట్రానికి వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త, వెంకటేశ్వర రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్, తేజ వర్ధన్,గ్రామస్తులు, గోపాల్, నీలవరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, కృష్ణయ్య, భాస్కర్, శ్యాంసుందర్, రాము, బాలగౌడ్, సోమగౌడ్, రవీందర్, గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పెబ్బేరు పోలీస్టేషన్ ను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్టేషన్ పరిసరాలను తనిఖీ చేసి పోలీస్టేషన్ ఆవరణలో ఉన్న వాహనాలపై వాటి ప్రస్తుత స్థితిగతులపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పోలీస్టేషన్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా గట్టిగా గస్తీ నిర్వహిస్తూ అరికట్టాలను సూచించారు. పోలీస్టేషన్ లో నమోదైన కేసుల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. డయల్ 100, బ్లూ కోర్ట్ సిబ్బంది గ్రామ గ్రామాన సందర్శిస్తూ సమాచార సేకరణలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు ఎస్సై, యుగంధర్ రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పీవీ రావు జయంతి

**టీ మీడియా,మే 10,గోదావరిఖని :**

గోదావరిఖని మెయిన్ చౌరస్తాలోనీ మాల సంఘం కార్యాలయంలో శనివారం పీవీ రావు 77వ జయంతిని ఘనంగా మాల సంఘం నాయకులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పీవీ రావు చిత్రపటానికి పూలమాల వేసి,చిత్రపటం ముందు పుష్పాలను ఉంచుతూ నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పీవీ రావు మాల సంఘం ఏర్పాటు, మాలల హక్కుల కోసం అప్పటి ప్రభుత్వాలను ఎదిరించి పోరాడిన తీరును సంఘం నాయకులు నెమరువేసుకున్నారు. మాల సంఘం నాయకులు మాట్లాడుతూ... పీవీ రావు తన జీవితాన్ని మాలల హక్కుల కోసం,మాల సంఘాన్ని ముందుకు తీసుకువెళ్లడం కోసం త్యాగం చేశారని తెలిపారు. పాలకుల చేతుల్లో ఎన్నో ఎదురుదెబ్బలు తిని మాల సంఘం ప్రతిష్ఠతను కాపాడిన వ్యక్తి పీవీ రావు అని,మాల సంఘం నాయకులంతా ఐక్యతగా ఉండి మన హక్కుల సాధన కోసం పోరాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాల సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మాలెం మధు,పట్టణ అధ్యక్షులు సోగాల వెంకటి,వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ కుమార్, ప్రధానకార్యదర్శి మద్రి ఐలయ్య,కోశాధికారి ఎరుకల లింగమూర్తి, నాయకులు ఈద రాంచందర్,పులి మోహన్, మదాసు రామ్మూర్తి,గడ్డం నారాయణ,కడమండ శ్రీహరి,పిట్టల వెంకటి,బొమ్మక రాయలింగు,ఆరె దేవ కరున,నంది నాగేశ్వర రావు,నూకల మొండి, దాసరి కిష్టయ్య,నంది నరేష్,దాసరి రమేష్, రామస్వామి,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.






## ఉచిత విద్యుత్ బిల్లులు ప్రభుత్వమే చెల్లించాలి

- పైళ్ళ ఆశయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**టీ మీడియా,మే 10,మందమర్రి :**

తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం మంచిర్యాల జిల్లా కమిటీ, గంగ రాజుల రామచంద్రం అధ్యక్షతన శనివారం సింగరేణి గ్రౌండ్ లో సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య మాట్లాడుతూ... జీవో నెంబర్ 2 ప్రకారం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్ రజక, నాయి బ్రాహ్మణులకు 250 యూనిట్లు అందిస్తున్నారు. ఈ పథకానికి సంబంధించి సుమారు రూ,172 కోట్లు కరెంట్ బిల్లుల సబ్సిడీ విద్యుత్ శాఖకు ప్రభుత్వం అందించకుండా నిర్లక్ష్యం చేస్తుందని వెంటనే పెండింగ్ బిల్లులను చెల్లించి వృత్తి దారులపై భారం తగ్గించి విద్యుత్ అధికారులు వేధింపులు ఆపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తు చేసిన అర్హత కలిగిన రజకుల యువకులకు రుణాలు అందించాలని,గత ప్రభుత్వంలో మున్సిపల్ శాఖ ద్వారా మంజూరైన 141 మోడల్ ధోబి ఘాట్ల నిర్మాణం ప్రభుత్వం నిలుపుదల చేసిందని వెంటనే పునరుద్ధరించాలని తెలిపారు.రజకులపై జరిగే సామాజిక దాడులు, దౌర్జన్యాలు,అరికట్టడానికి ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు తంగేళ్లపల్లి వెంకటేష్, పాయిరాల రాములు మాట్లాడుతూ... మంచిర్యాల,క్యాతన్ పల్లి,మందమర్రి, బెల్లంపల్లి,నర్సాపూర్ మున్సిపల్ కేంద్రాల్లో మంజూరైన దోబీఘట్లు పనులు వెంటనే చేపట్టాలని వృత్తిదారులకు ఉపాధి కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సంగేపు హనుమంతు,ముష్కే చందర్,పైతర్ ఓదేలు,కంచర్ల రాజమల్లు, తాడిగొప్పుల భాగ్య,తోట కళావతి, బాలయ్య, సమ్మయ్య రాములు,తదితరులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య సంఘం కోటి గౌరమ్మల కార్యక్రమం

**టీ మీడియా, మే 10, వనపర్తి బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వనపర్తి పట్టణ ఆర్యవైశ్య సంఘం, మహిళా సంఘం కోటి గౌరమ్మల నాగర్ కర్నూల్ జిల్లా సోమశిల సంగమేశ్వర నదిలో కోటి గౌరమ్మల నిమజ్జన కార్యక్రమంలో వనపర్తి ఆర్యవైశ్య సంఘం కన్వీనర్ పూరి బాలరాజు, మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, అనంత పద్మావతి, గుబ్బ మాధవి, కొండూరు మంజుల, ప్రవీణ్ కొంపల, శ్రీలక్ష్మి సుప్రియ ఆధ్వర్యంలో బచ్చు వెంకటేష్, బచ్చు రాము, సాయి ప్రసాద్ పాల్గొనడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో వనపర్తి జిల్లాలో పెద్ద ఎత్తున కోటి గౌరమ్మల కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకుంటూ శనివారం సోమశిల గ్రామంలో సప్త నదులు లో కోటి గౌరవంలను కలపడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ ఆర్యవైశు ్యలు నలుమూలల జిల్లా నుండి పెద్ద ఎత్తున ఆర్యవైశ్యులు పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని పరామర్శలు

**టీ మీడియా, మే 10, మేడ్చల్ :**

ఇటీవల కాలుకు గాయమై చికిత్స పొందుతూన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని పరామర్శించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు . ఈ సందర్భంగా వారి రోజువారి యోగక్షేమలను అడిగి తెలుసుకున్నారు.





## హనుమంత్ రెడ్డిని కలిసిన డబల్ బెడ్ రూమ్ కాలనీవాసులు

**టీ మీడియా, మే 10, మేడ్చల్:**

కుత్బుల్లాపూర్ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కార్యాలయంలో గండిమైసమ్మ మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న డబల్ బెడ్ రూమ్స్ వాసులు మౌలిక సదుపాయాల కొరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించగా సానుకూలంగా స్పందించి వారి ఇబ్బందుల పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డబల్ బెడ్ రూమ్స్ వాసులు హనుమంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేసారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చెయ్యాలి

- సీఐటీయూ పోస్టర్ విడుదల

**టీ మీడియా,మే 10,గోదావరిఖని :**


మే 20 న దేశ వ్యాప్తంగా జరుగు సమ్మెలో అర్జీ 1 ఏరియా సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు పాల్గొనాలని పలు అడ్డాలపై శనివారం పోస్టర్లు విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి మాట్లాడుతూ... దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశాన్ని కార్పొరేట్,పెట్టుబడి దారులకు దోచిపెట్టడానికి మోడీ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు.కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్లుగా మార్చి మోడీ సన్నిహితులకు అనుకూలంగా మార్చడం జరిగిందని అన్నారు.ఇవి కనుక అమలు జరుగుతే కార్మికులు యజమానులకు బానిసలుగా బ్రతకాల్సి వస్తుందని అన్నారు. ఇప్పటికే కార్మికులకు కనీస వేతనాలు లేవు, ఉన్న చట్టాలు అమలు చేయడం లేదు.రేపు ఈ 4 లేబర్ కోడ్లు అమల్లోకి వస్తే ఈరోజుల్లో కార్మికుల బతుకులు రోర్డుపాలు అవుతాయని అన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో కనీస వేతనం 26 వేలు లేకుంటే ఒక కుటుంబం బ్రతికే పరిస్థితి లేదన్నారు.అందుకే కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగిందని అన్నారు.అదే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్లు రద్దుచేయాలని, కోలిండియా వేతనాలు ఇవ్వాలని,దాంతోపాటు సింగరేణి కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న తదితర సమస్యలు పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈనెల 20 న జరిగే దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులను కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కార్యదర్శి మేదరి సారయ్య,అర్జీ1కార్యదర్శి సిహెచ్.ఉపేందర్, నాయకులు వినోద, శాంత,రాజేశ్వరి,వసంత, కాళీ, ప్రసాద్, గోవింద్, దీన, అంజి, కృష్ణవేణి, జ్యోతి, స్వరూప, శాంతి, రమణ,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.




# నిరుపేద వివాహానికి ఆర్థిక సహాయం

**టీ మీడియా,మే 10,గోదావరిఖని :**

రామగుండం కార్పోరేషన్ 30వ డివిజన్ మల్లికార్జున్ నగర్ లోని నిరుపేద కుటుంబానికి చెందిన పైడి రాజయ్య,కూతురు పైడి శ్రావణి వివాహానికి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ సహకారంతో శనివారం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు నెలకంటి రాము ఆ కుటుంబానికి వివాహ ఖర్చులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి, అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పంజా ఆంజనేయులు,నాయకులు వికాస్,వాణి,తదితరులు పాల్గొన్నారు.





# ఉగ్రవాదం పై పోరాటం చేద్దాం

- ఎమ్మెల్యేలు హరీష్ రావు, కెపి.వివేకానంద్, ఎమల్లారెడ్డి

**టీ మీడియా, మే 10, మేడ్చల్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం లోని "మల్లారెడ్డి హెల్త్ సిటీ" వారి అధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ కు సంఘీభావంగా జాతీయ సమగ్రతను చాటుతూ నిర్వహించిన కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు , బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జమ్మూ కాశ్మీర్ లో వీరమరణం పొందిన తెలుగు జవాన్ మురళీ నాయక్ కు నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ అమాయకులను చంపడం అనేది ఉగ్రవాద, ఉన్మాదానికి నిదర్శనమని, బిన్ లాడెన్ వంటి ఉగ్రవాదులను పెంచి పోషించి ప్రపంచ మానవాళికే పాకిస్తాన్ దేశం ప్రమాదకరంగా మారిందని, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రపంచదేశాలు ఏకమై పోరాటంచేయాలన్నారు.ఇప్పటికే నాలుగు సార్లు పాకిస్థాన్ భారత్ తో యుద్ధానికి కాలు దువ్వీందని, కానీ భారత సైన్యం దాటికి నిలవలేకపోయిందని, అయినా ఇంకా బుద్ధి రాలేదని, ప్రజాస్వామ్యంలో పాకిస్తాన్ కి విలువలేదని, ఆ దేశ ప్రజలే పాకిస్తాన్ ఆర్మీ, ఉగ్రవాదాన్ని తన్నే దుస్థితికి పాకిస్తాన్ దిగజారిందన్నారు. భారత సైన్యం అద్భుత ధైర్యసాహసాలతో పాకిస్తాన్ వణికిపోతుందని, ఈ యుద్ధంలో భారత సైన్యానికి వెన్నుదన్నుగా నిలవాల్సిన బాధ్యత ప్రతీ భారతీయుడిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, బిఆర్ఎస్నాయకులు,అభిమానులు, మల్లారెడ్డి హెల్త్ సిటీ యాజమాన్యం ప్రీతిరెడ్డి, ప్రొఫెసర్లు, డాక్టర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాక్ కాల్పుల్లో మరో జవాన్ వీరమరణం!

**టి మీడియా, మే 10, ఢిల్లీ :**

భారత్-పాకిస్థాన్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొని ఉన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో పాకిస్థాన్ సైన్యం జరిగిన కాల్పుల్లో ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జవాన్ మురళీనాయక్ అమరుడయ్యారు. ఇప్పుడు మరో యువ జవాన్ కూడా వీరమరణం పొందారు. జమ్మూలో పాక్ కాల్పుల్లో జవాన్ సచిన్ యాదవ్‌రావు వనాంజే (29) వీరమరణం పొందారు. సచిన్ యాదవ్‌రావు వనాంజే స్వస్థలం మహారాష్ట్ర - తెలంగాణ బార్డర్‌లోని నాందేడ్ జిల్లా తమ్లూర్.స్వస్థలానికి సచిన్ యాదవ్‌రావు వనాంజే పార్థివదేహం తీసుకొచ్చే అవకాశం ఉంది. కాగా, ఈ కాల్పుల్లో ఆయనతో పాటు ఇద్దరు సాధారణ పౌరులు కూడా చనిపోయినట్లు తెలుస్తోంది.





## డ్రగ్స్‌కి బానిసైన లేడీ డాక్టర్

**టీ మీడియా, మే 10,హైదరాబాద్:**

హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ ఆసుపత్రిలో వైద్యురాలిగా సేవలందిస్తున్న మహిళ డ్రగ్స్ కు బానిసగా మారడం నగరంలో కలకలం రేపుతోంది. తన వద్దకు వచ్చే రోగులకు డ్రగ్స్ హానికరమని చెప్పాల్సిన వైద్యురాలే వాటిని తీసుకోవడం విస్మయం కలిగిస్తోంది. ఒక్క సంవత్సరంలోనే సుమారు రూ.70 లక్షల విలువైన మాదకద్రవ్యాలను సదరు వైద్యురాలు తీసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ వైద్యురాలి వ్యవహారంపై సమాచారం అందడంతో నిఘా పెట్టారు. తాజాగా రూ.5 లక్షల విలువైన డ్రగ్స్ ను డెలివరీ తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. రాయదుర్గం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. షేక్ పేటలోని ఏపీఏహెచ్‌సీ కాలనీకి చెందిన డాక్టర్ చిగురుపాటి నమ్రత (34) సిటీలోని ఓ ప్రముఖ ఆసుపత్రిలో డాక్టర్‌గా పనిచేస్తున్నారు. డ్రగ్స్ కు బానిసైన నమ్రత కొన్నేళ్లుగా వాటిని వినియోగిస్తున్నారు. ముంబైకి చెందిన డ్రగ్ డీలర్ వాన్స్ టక్కర్‌ను వాట్సాప్ లో సంప్రదించి రూ.5 లక్షల విలువైన కొకైన్ కు ఆర్డర్ చేసింది. ఆన్ లైన్ లో డబ్బులు ట్రాన్స్ ఫర్ చేయడంతో వాన్స్ తన సహాయకుడు బాలకృష్ణ రాంప్యార్ రామ్ ద్వారా కొకైన్ పంపించాడు. నగరానికి కొకైన్ తీసుకొచ్చిన రాంప్యార్.. ఆ ప్యాకెట్ ను డాక్టర్ నమ్రతకు అందిస్తుండగా పోలీసులు సీన్ లోకి ఎంటరయ్యారు. డాక్టర్ నమ్రతతో పాటు రాంప్యార్ ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. నిందితుల నుంచి 53 గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.



## ఉష్ణోగ్రతలతో ఆవిరవుతున్న నీటిమట్టాలు

- గ్రామాలు, చెంచుపెంటల్లో తాగునీటి ఎద్దడి

**టీ మీడియా, మే 10,మహబూబ్‌నగర్ :**

పెరిగిన ఉష్ణోగ్రతలు, ఎండలకు జలాశయాలు వట్టిపోతున్నాయి. శ్రీశైలం, జూరాల వంటి ప్రధాన జలాశయాల్లో నీటిమట్టాలు వేగంగా తగ్గిపోతున్నాయి. చెరువులు, కాల్వలు ఎండిపోయాయి. అదేవిధంగా నల్లమల అటవీప్రాంతంలో ఉన్న 130 చెంచు పెంటల్లో తాగునీటి ఎద్దడి ఏర్పడింది. తాగునీటి సమస్య రాకుండా ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు చెబుతున్నా.. గ్రామాల్లో వాస్తవ పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. జూరాల సమీపంలో ఉన్న వనపర్తి శ్రీశైలం ప్రాజెక్టు పరిధిలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉండటంతో మిగతా ప్రాంతాల్లో మరింత నీటి కొరత ఉండే అవకాశం ఉంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు దాటాయి. ఎండ వేడిమికి చెరువులు, ప్రాజెక్టుల్లో నీరు వేగంగా ఇంకిపోతున్నది. ప్రధాన రిజర్వాయర్లు, చెరువుల్లో నీరు ఇంకిపోవడంతో రబీలో పంటలు ఎండి రైతులు తీవ్రంగా నష్టపోయారు. కొల్లాపూర్ సమీపంలో కూతవేటు దూరంలో ఉన్న పెంట్లవెల్లి, చిన్నంబావి మండలాల పరిధిలోనే 30 వేల ఎకరాల వరి, మొక్కజొన్న, పంటలు ఎండిపోయాయి. వేసవిలో పశువులకు నీటితో పాటు పశుగ్రాసం కష్టాలు మొదలయ్యాయి. ఉమ్మడి జిల్లా నుంచి గొర్లకా పరులు నల్లమల అడవిలోకి మేత కోసం గొర్రెలను తరలిస్తున్నారు. అడవిలోనూ తాగు నీటి సమస్య తీవ్రంగా ఉందంటున్నారు. శ్రీశైలం రిజర్వాయరు నీటి మట్టం తగ్గడంతో తాగునీటికి మాత్రమే ఉపయోగిస్తున్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం లో మోటార్లను ఇప్పటికే నిలిపేశారు. జూరాల పూర్తి సామర్థ్యం 9.66 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 3.05 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. శ్రీశైలం, జూరాల నీటిలో ప్రస్తుతం సగం ఒండ్రు మట్టి ఉంది. మిగతా సగం తాగునీటికి మాత్రమే ఉపయో గపడుతోంది. వనపర్తి సప్తసముద్రాలలో సైతం నీటి నిల్వలు పడిపోయాయి. దీంతో త్వరలో మొదలయ్యే ఖరీఫ్‌కు సాగునీటి గండం ఏర్పడే అవకాశాలున్నాయి.

**పడిపోయిన భూగర్భ జలాలు**

ఉమ్మడి జిల్లాలో భూగర్భ జలాలు పూర్తిగా పడిపోతున్నాయి. 500 అడుగుల బోర్లు వేసినా నీరు రావడం లేదు. 20 మీటర్ల మేర భూగర్భ జలాలు పడిపోయా యని అధికారులు చెబుతున్నారు. చెరువులు వెల వెల బోతున్నాయి. కృష్ణానదికి ఉపనది అయిన దుందుభీ నది ఎండిపోయింది. నల్లమల ప్రాంతలో ఉండే చెంచు లు, మైదాన ప్రాంత ప్రజలకు తాగునీటి సమస్య ఏర్పడింది. ఇక్కడ సుమారు 80 వేల మంది జీవిస్తున్నారు. నీటి సమస్య ఉన్న నల్లమల అటవీ ప్రాంతంలో చెంచులకు తాగునీరు సరఫరా చేయాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

# బస్‌స్టాండ్‌లో వాటర్ బాటిల్

- విచిత్రమైన బ్రాండ్లు, నచ్చిన రేట్లు
- పెరిగిపోతున్న నకిలీ విక్రయాలు



**టీమీడియా,మే10 ,కరీంనగర్ :** రాష్ట్రంలోనే రెండో పెద్ద బస్టాండ్‌గా కు పేరుంది. ఇక్కడ ప్రయాణికుల అవసరాలను వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. అసలే ఎండాకాలం ఎక్కువగా దాహం వేస్తుంటుంది. దీంతో చాలా మంది వాటర్ బాటిళ్లను కొనుగోలు చేస్తుంటారు. దీన్నే ఆసరాగా చేసుకుంటున్న వ్యాపారులు నకిలీ నీళ్ల సీసాల దందాను యథేచ్ఛగా సాగిస్తున్నారు. ఎక్కడా లభించని బ్రాండ్లు కరీంనగర్ బస్టాండ్‌లో ఉన్న స్టాళ్లలో దర్శనమిస్తున్నాయి. అందులో ఏవి నకిలీవో ఏవీ స్వచ్ఛమైనవో తెలియని పరిస్థితి నెలకొంది. కొందరు వ్యాపారులు ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తూ ప్రయాణికుల జేబులకు చిల్లులు పెడుతున్నారు. ఖాళీ బాటిళ్లలో నీటిని నింపి పలు రకాల బ్రాండ్ల పేరుతో విక్రయిస్తున్నారనే ఆరోపణలున్నాయి.

### ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు అమ్మకాలు

కరీంనగర్ బస్టాండ్‌లో 45 ప్లాట్‌ఫాంలు ఉన్నాయి. నిత్యం 1500కు పైగా సర్వీసులు నడుస్తుంటాయి. వీటి ద్వారా సుమారు 80 వేలకు పైగా మంది రాకపోకలు సాగిస్తుంటారు. ఎండలు మండిపోతుండటంతో దాహాన్ని తీర్చుకోవడానికి చాలా మంది వాటర్ బాటిళ్లను కొనుగోలు చేస్తుంటారు. ఇక్కడే కొందరు వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు విక్రయించి వసూలు చేస్తున్నారని ప్రయాణికులు వాపోతున్నారు.

మామూలుగా నీళ్ల సీసా బయట కొంటే రూ.20 ఉంటుంది. ఇక్కడ మాత్రం రూ.30 తీసుకుంటున్నారు. అదేమిటని ప్రశ్నిస్తే కూలింగ్ చేసినందుకు అని చెబుతున్నారని పేర్కొన్నారు. కొన్ని కంపెనీల సీసాలపై రూ.30 అని ఉండటం విశేషం. ఎమ్మార్పీ అంతే ఉందని అదే ధర తీసుకుంటున్నామని కొందరు వ్యాపారులు చెబుతున్నారు.

ఇటీవల ఓ ప్రయాణికురాలు బస్టాండ్‌లోని ఓ షాపునకు వెళ్లి నీళ్ల బాటిల్ కొంటే వాడకం లేని కంపెనీది ఇచ్చారు. అది వద్దని ప్రముఖ కంపెనీది కావాలని అడిగితే ఆ స్టాల్ నిర్వాహకుడు ఓ అక్షరం తేడాతో ఉన్న సీసా ఇచ్చాడు. ఇదేమిటని ప్రశ్నిస్తే అదే ఉందని సమాధానం ఇచ్చాడు. ఒకటి అడిగితే మరోటి ఇవ్వడంతో ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియక వీడియో రూపంలో సోషల్? మీడియాలో పంచుకోగా అది వైరల్ అయింది.

### అధికారుల పర్యవేక్షణ లోపం

చాలా మంది దుకాణాల నిర్వాహకులు టెండరు సమయంలో ఒప్పందం చేసుకున్న వాటిని కాకుండా ఇతరత్రా వాటిని కూడా అమ్ముతున్నారు. అలాగే నాసిరకం తినుబండారాలు, వస్తువులు విక్రయిస్తున్నట్లు ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నీళ్లసీసాల్లో వేర్వేరు ధరలు ముద్రించి ఉంటున్నాయి. అధికారులు తనిఖీ చేసినా తాము ఎమ్మార్పీ ధరకే విక్రయిస్తున్నామని వ్యాపారులు చెబుతున్నారు. ఐఎస్ఐ, ఎమ్మార్పీని మాత్రమే విక్రయించాలని, కొనుగోలు చేయాలని అధికారులు చూస్తున్నారు. అవి నాణ్యమైనవా, నాసిరకమా చూడటంలేదు. అది తమ పరిధి కాదని చెబుతున్నారు. ఆహార విభాగం తనిఖీ వారు ఇటు వైపు చూసి తనిఖీలు చేసిన దాఖలాలు లేవు.

### సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలి

నీళ్ల సీసాలు, వస్తువులు, ఏదైనా ప్యాకింగ్‌పై ఉన్న ఎమ్మార్పీ కంటే ఎక్కువ డబ్బులు తీసుకోవద్దని కరీంనగర్ రీజియన్ రీజినల్ మేనేజర్‌రాజు తెలిపారు. ఎక్కువ ధర తీసుకుంటే ప్రయాణికులు నిర్భయంగా ఆర్టీసీ అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఇతర కంపెనీల సీసాల అంశం తమ పరిధిలో ఉండదని, నీరు, ఆహార పదార్థాల నాణ్యత విషయంలో అనుమానాలు ఉంటే ప్రయాణికులు సంబంధిత విభాగాల అధికారులకు ఫిర్యాదు చేయాలని చెప్పారు. వారి దృష్టికి తీసుకొచ్చినా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.



# శ్రీశైలం ఆలయం పై నిఘా నీడ

-దేవస్థాన టోల్గేటు వద్ద ముమ్మర తనిఖీలు

**టీమీడియా,మే10 ,నంద్యాల :** జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం మహా క్షేత్రంలో దేవస్థానం చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ అయ్యన్న నేతృత్వంలో భద్రతా సిబ్బంది శ్రీశైలం టోల్గేట్ వద్ద ముమ్మర తనిఖీలు చేపట్టారు. దేశంలో ఆపరేషన్ సిందూర్ కొనసాగుతున్న నేపథ్యంలో శ్రీశైలం ఆలయానికి భద్రత కట్టుదిట్టం చేశారు.ఇదే క్రమంలో శ్రీశైలం ఆలయానికి వస్తున్న వాహనాలను అణువణువు క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రం లోపలికి అనుమతిస్తున్నారు. అలాగే శ్రీశైలం దేవస్థానం సీసీటీవీ కంట్రోల్ రూమ్ నందు నిరంతరం నిఘా కెమెరాలతో పర్యవేక్షణ చేపట్టిన ఆలయ అధికారులు శ్రీశైల క్షేత్ర పరిధిలో పెట్రోలింగ్ సిబ్బందితో ఆయా పరిసరాలను పర్యవేక్షిస్తున్నారు.



## మండల అధ్యక్షుడికి పృథ్వీ రెడ్డి నామినేషన్

**టీ మీడియా, మే 10 జనగామ :**

కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల్లో దేవరుప్పుల మండల పార్టీ అధ్యక్షుడి స్థానం కోసం ఇప్ప పృథ్వీ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పని చేసిన వారికి గుర్తింపు దక్కలేదని, ఇతర పార్టీల నుండి వచ్చిన వారు, పార్టీ గెలుపు కోసం కష్టపడని వారే పదవుల్లో కొనసాగుతున్నారని, ఈ విషయం అధిష్టానం గుర్తించిందని, ఇప్పుడు జరగనున్న సంస్థాగత ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ వ్యక్తులకు, సమర్థులకే పదవులు దక్కుతాయని, రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం సమర్థవంత యువ నాయకత్వానికి పార్టీ పగ్గాలు అప్పజెప్పాలని ఈ సందర్భంగా ఇంచార్జి ఝాన్సీ రెడ్డి,ఎమ్మెల్యే యశస్విని రెడ్డిలకు విజ్ఞప్తి చేశారు.

# సింగరేణి లోని ఆర్కే 7 ఏ లో ఎల్ ఐ సి దందా

- కుటుంబ సభ్యులను సైతం ఇబ్బంది గురి




**టీ. మీడియా, మే10 మంచిర్యాల:**మంచిర్యాల జిల్లాతో ఖమ్మం మణుగూరు కొత్తగూడెం వివిధ ప్రాంతాల్లో వెలసిన సింగరేణి సంస్థ అందులో పనిచేస్తున్న అధికారులు కొందరు వాళ్ళ కుటుంబ సభ్యుల పేర్ల మీద ఎల్ ఐ సి ఏజెంట్ తీసుకొని కొత్తగా చేరిన కార్మికులను పాలసీ చేయండి అని మొదట అడిగి తరువాత అర్ధరాత్రి 8 గంటల తర్వాత కార్మికుని ఇంటికి వెళ్లి ఒక్కసారి ఈ పాలసీ విను అంటూ మొదలు పెట్టి రాత్రి 10దాటిన కూడా వెళ్లకుండా కార్మికులతో వారి కుటుంబ సభ్యులను సైతం ఇబ్బంది గురి చేస్తున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఒకవేళ పాలసీ చెయ్యకపోతే కక్ష సాధింపు చర్యల్లో భాగంగా కార్మికుడు ఆరోగ్య%శీ% బాగా లేక విధులకు రాకపోతే లీవ్ పెడితే ఆ లీవ్ కొట్ట కుండా పక్కన పడేసి కార్మికుడు విధులకు వస్తె నవ్వు డ్యూటీ కి రాలేదు మెడికల్ కి వెళ్ళు అంటూ ఇబ్బందులకు గురిచేస్తారని మాస్టర్ పడే సమయంలో టైం లోపు వచ్చిన కూడా నువ్వు ఆలస్యం గా వచ్చావు అని మాస్టర్ వేయకుండా అండర్ మేనేజర్ తో సంతకం పెట్టుకుని రా అని తిప్పడం పాలసీ చేసిన వారికి ఒక విధగా చెయ్యని వారికి ఒక విధగా చేస్తు చాలా ఇబ్బందులకు గురిచేస్తారని కొత్తగా వచ్చిన కార్మికుడు నెల మొత్తం డ్యూటీ చేస్తే వచ్చేది 35000 అందులో ఎన్ని ఖర్చులు ఉన్నాయో అతనికి తెలిసిన కూడా ఇబ్బందీ చేయడం సరైన పద్ధతి కాదని అంటున్నారు కార్మికులకు అండగా ఉండాల్సిన గెలిచిన కార్మిక సంఘాలు కార్మికుల నుండి డబ్బులు ఎలా వసూలు చెయ్యాలనే తప్ప కార్మికునికి ఏ సమస్య ఉందని అడిగే వాడే లేదని కొత్తగా చేరిన కార్మికులు వాళ్ళ విధులు వదులుకొని పార్టీ గెలుపు కోసం కష్టపడి గెలిపిస్తే ఇప్పుడు మా సమస్యలు పట్టించుకునేవాడు లేదని అంటున్నారు ఒకప్పుడు ఉన్న సంఘాలు కార్మికుల కోసం కొట్లాడి కార్మికుల సమస్యలు లేకుండా చేసే వారు కానీ ఇప్పుడు ఉన్న సంఘాలు వాళ్ల కు ఏం చేస్తే డబ్బులు వస్తాయని ఎవరికి క్వార్టర్ ఇప్పిస్తే లేదా సర్ఫేస్ లో పెట్టిస్తే పైసలు వస్తాయా అంటూ అవకాశం కోసం చూస్తున్నారు కార్మిక సంఘాలు కూడా అధికారులకు తొత్తులుగా మారారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దయచేసి పెద్దమనసుతో గెలిచిన సంఘాలు కానీ అధికారులు కానీ కార్మికులను ఇబ్బంది పెట్టే వారిని మాస్టర్ వేసే చోట కాకుండా వేరే ప్రాంతాల్లో విధులకు పంపాలని మ్యాన్ వే క్లర్క్ ను వెంటనే వేరే వారిని పెట్టీ కార్మికులను ఇబ్బంది లేకుండా చేయాలని కోరుతున్నాం ఇప్పటికీ అయిన అధికారులు మారుస్తారో లేఖ వారికి కూడా ఈ ఏజెంట్ కమిషన్ ఇస్తున్నాడు కావొచ్చని అందుకే ఇలాంటి వారిని మార్చటం లేదని కార్మికులు అనుకుంటున్నారు ఇప్పటికీ అయిన ఆర్కే 7 ఏ లోని మ్యాన్ వే క్లర్క్ ఆ ఒక్కడి వల్ల గని మొత్తం చెడ్డ పేరు వస్తున్నది గని మేనేజర్ చొరవ తీసుకొని వెంటనే వేరే వారిని మాస్టర్ వేసే చోట పెట్టాలని కోరుకుంటున్నారు.



## విమానాశ్రయం పరిధిలో డ్రోన్ల వినియోగంపై నిషేధం

**టీ మీడియా, మే 10,హైదరాబాద్ :**

శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం పరిధిలో డ్రోన్ల వినియోగంపై నిషేధం విధించారు. విమానాశ్రయానికి 10 కిలోమీటర్ల పరిధిలో డ్రోన్లపై నిషేధం విధించినట్లు సైబరాబాద్? సీపీ అవినాశ్? మహంతి వెల్లడించారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీపీ స్పష్టం చేశారు. డ్రోన్లపై నిషేధం జూన్? 9 వరకు అమల్లో ఉంటుందని వివరంగా చెప్పారు.

**బాణసంచా కాల్చడంపై నిషేధం**

హైదరాబాద్, సికింద్రాబాద్? ప్రాంతాల్లో బాణసంచా కాల్చడంపై నిషేధం విధించినట్లు హైదరాబాద్? సీపీ సీవీ ఆనంద్? వెల్లడించారు. ప్రజల భద్రత దృష్ట్యా బహిరంగ ప్రదేశాలు, కంటోన్మెంట్? ప్రాంతాల్లో బాణసంచా కాల్చడంపై నిషేధం విధించినట్లు స్పష్టం చేశారు. ఆకస్మిక శబ్దాలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేయొద్దని విజ్ఞప్తి చేశారు. బాణసంచా పేలుళ్లను ఉగ్ర కార్యకలాపాలుగా తప్పుగా అర్థం చేసుకునే అవకాశం ఉండే అవకాశం ఉందని అన్నారు. భారత్?-పాక్? సరిహద్దుల్లో ఉద్రికత్తల నేపథ్యంలో పౌరులు సహకరించాలని, పోలీసుల ఆదేశాలను ఉల్లంఘిస్తే చట్టపరమైన తప్పవని హెచ్చరించారు.

## లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు

# దరఖాస్తులు ఆహ్వానం

-పాలిటెక్నిక్నిరుద్యోగులకు అవకాశం ఇవ్వాలి

- రాష్ట్ర మాజీ అధ్యక్షులు రవిశంకర్ గౌడ్





**టీ మీడియా, మే 10, వనపర్తి బ్యూరో :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లైసెన్స్ సర్వేర్ల నియామక కోసం ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరిస్తున్న సందర్భంగా ముందుగా గతంలో 2004 లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అప్పటి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి జలయజ్ఞం పేరుతో ప్రాజెక్టుల నిర్మాణం చేపడుతూ సర్వేల కొరత వెంటాడుతున్న సందర్భంగా ప్రతిష్టాత్మకంగా అప్పటి ఉమ్మడి రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిరుద్యోగుల కోసం ఇతర సాంకేతిక విద్య కోర్సులతో పాటు ప్రత్యేకంగా నాలుగు నెలల పాటు ల్యాండ్ సర్వే సర్టిఫికెట్ కోర్సును ప్రవేశపెట్టడం జరిగిందని అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు ఐదు నుంచి పదివేల మంది నిరుద్యోగులు వివిధ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ల్యాండ్ సర్వే కోర్సులు శిక్షణ పొంది అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంకేతిక విద్యాశాఖ నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణ సాధించినప్పటికీ ఇప్పటివరకు ల్యాండ్ సర్వే కోర్సులో శిక్షణ పొందిన ఆనాటి నిరుద్యోగులకు ల్యాండ్ సర్వేర్లుగా నియమించక పోవడం దురదృష్టకరమని అప్పటి మాజీ ల్యాండ్ సర్వే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కర్నాటి రవిశంకర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. మిగిలిన అనేకమంది నిరుద్యోగులు లైసెన్స్ సర్వే శిక్షణ కోసం వేచి చూస్తున్నారని అన్నారు. అలాంటి నిరుద్యోగులకు ప్రస్తుతం ప్రభుత్వం భర్తీ చేస్తున్న లైసెన్ సర్వేర్ల శిక్షణలో అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాక ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సర్వేర్ల నియామకం కోసం లైసెన్స్ సర్వేయర్లను నియమిస్తూ శిక్షణ ఇవ్వడానికి స్వీకరిస్తున్న దరఖాస్తులలో ఫీజు వసూలు భారీ మొత్తంలో పెంచిందని తక్షణమే పెంచిన ఫీజును తగ్గించాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాజీ ల్యాండ్ సర్వే అసోసియేషన్ కె. రవిశంకర్ గౌడ్ ప్రభుత్వ డిమాండ్ చేశారు.

## భారత్ పాక్ మధ్య కాల్పుల విరమణ..

**స్వాగతించిన జమ్మూకశ్మీర్ సీఎం**



**టీమీడియా,మే10 ,జమ్మూకశ్మీర్:** భారత్, పాక్ మధ్య తక్షణ కాల్పుల విరమణ ఒప్పందం కుదరడాన్ని జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా స్వాగతించారు. ఈ ఉద్రిక్తతల్లో బాధితులుగా మారిన వారిని ఆదుకోవాల్సిన సమయం ఆసన్నమైందని వ్యాఖ్యానించారు. రెండు రోజులుగా పాక్ దళాలు జమ్మూకశ్మీర్‌లోని సరిహద్దు జిల్లాల్లో పౌర నివాసాలను కూడా టార్గెట్ చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటనల్లో సామాన్య పౌరులు కొందరు మృతి చెందగా మరెంతో మంది గాయాల పాలయ్యారు. సైనికులు కూడా ప్రాణాలు కోల్పోయారు. అయితే, పాక్‌పై భారత్ యుద్ధం తప్పదన్న తరుణంలో ఇరు దేశాలు తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించినట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారుఈ నేపథ్యంలో సీఎం ఒమర్ అబ్దుల్లా స్పందించారు. పూర్తిస్థాయి కాల్పుల విరమణ తక్షణం అమల్లోకి రావడాన్ని స్వాగతించారు. ఈ పరిణామాలు కాస్తంత ముందుగా జరిగి ఉంటే ఎన్నో ప్రాణాలను కాపాడగలిగి ఉండేవారమని అన్నారు. ఈ ఘర్షణలతో జరిగిన నష్టాన్ని ప్రభుత్వం ముదింపు వేసి బాధితులకు సాంత్వన కలిగించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. గాయపడ్డ వారందరినీ ప్రభుత్వ పథకాలతో ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. త్వరలో ఎయిర్‌పోర్టులు తెరుచుకుని హజ్ యాత్రా యథాతథంగా కొనసాగుతుందని ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు.

# నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు..

**-ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు.**

**-పేదవాడికి అందేలా బాధ్యత అధికారులపై ఉంది**

**-మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**



**టీ మీడియా, మే 10, అశ్వరావుపేట :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం లో సుమారు 37.64 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న 33 విద్యుత్ ఉప కేంద్రాల శంకుస్థాపన అనంతరం అశ్వరావుపేట నియోజకవర్గం జిల్లా అధికారులతో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మరియు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామ రెడ్డి ,అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, వైరా శాసనసభ్యులు రామదాస్ నాయక్ మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐ టిడిఏ పి ఓ రాహుల్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా విద్యుత్ శాఖ అధికారులు కమలాపురం సబ్ మరియు అంకంపాలెం లో 130 కె వి సబ్ స్టేషన్ కూడా మంజూరు చేస్తే అశ్వరావుపేట నియోజకవర్గంలో విద్యుత్ కు ఎటువంటి అంతరాయం ఉండదని విద్యుత్ ఉపకేంద్రాల ఏర్పాటుకు అనువైన స్థలం కూడా ఉన్నదని అధికారులు వివరించారు దానికి గాను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు స్పందించి వెంటనే సబ్ స్టేషన్ల ఏర్పాటు మరియు అశ్వరావుపేట నియోజకవర్గం లో డివిజన్ విద్యుత్ శాఖ కార్యాలయం ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని సీఎండీని ఆదేశించారు.అనంతరం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన గిరిజనులు అధికంగా నివసించే ఈ అశ్వరావుపేట నియోజకవర్గం అభివృద్ధికి కావలసిన మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని దానిని అధికారులు క్షేత్రస్థాయిలో ప్రతి కుటుంబానికి తీసుకు వెళ్ళగలిగితే ప్రభుత్వం విజయం సాధించినట్టే అన్నారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి చేపడుతున్న ప్రతి సంక్షేమ పథకాన్ని క్షేత్రస్థాయిలో తీసుకెళ్లే బాధ్యత ప్రతి అధికారి మీద ఉందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు తీసుకువెళ్లడంలో నిర్లక్ష్యం వహిస్తే ఎటువంటి మొహమాటలు లేకుండా కఠిన నిర్ణయాలు తీసుకుంటామని హెచ్చరించారు. మూడున్నర కోట్ల మంది ప్రజలకు హామీలు ఇచ్చి ప్రభుత్వం ఏర్పడిందని వాళ్ల నమ్మకాన్ని వాళ్ళ విశ్వాసాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత అందరి మీద ఉందన్నారు. ఉద్యోగస్తుల సమస్యలను కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఆలోచనలో ఉందని, ఉద్యోగస్తుల సమస్యలను కూడా కొద్ది రోజుల్లో పరిష్కరిస్తామన్నారు. అధికారుల భాగస్వామ్యంతోనే పాలన ప్రజలకు అందించాలని, ప్రజలకు అందించ లేనప్పుడు ప్రజాస్వామ్యానికి అర్థం లేకుండా పోతుంది కాబట్టి బలమైన ప్రజాస్వామ్య రాష్ట్రంగా బాగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా దేశంలోనే రైజింగ్ తెలంగాణ రాష్ట్రంగా తెలంగాణ మోడల్ గా ఈరోజు దేశం మన వైపు చూస్తున్న క్రమంలో ప్రభుత్వంతో పాటు అధికారుల కు కూడా విజయాలలో భాగస్వామ్యం ఉంటుందన్నారు.రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు అయింది కానీ ఇంకా ప్రభుత్వ అధికారులు ప్రభుత్వం యొక్క ఆలోచనలకు అనుగుణంగా పనిచేసే పూర్తి దిశలోకి రాలేదని, రావాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభూత్వ ఆలోచనను సామాన్య ప్రజలకు,గిరిజన ప్రాంతాల అభివృద్ధి చేయడానికి అధికారులు దృష్టి సారించాలన్నారు. ఇరిగేషన్ సంబంధించి ఏవైతే గతంలో డ్యామేజ్ అయిన ట్యాంకులు మరియు నూతనంగా మంజూరైన పనులు ఈ సీజన్లో పూర్తి చేసి రైతులకు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారి ప్రత్యేక ఆలోచనతో రూపొందించిన రాజీవ్ యువ వికాసం లో భాగంగా నియోజకవర్గానికి 4500 మందికి ఒక్కొక్కరికి 5 లక్షలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి, మంత్రులు మరియు శాసనసభ్యులు పూర్తి సహకారం అందిస్తారని, ప్రభుత్వ ఆలోచనలను క్షేత్రస్థాయిలో తీసుకువెళ్లే ప్రధానమైన పాత్ర అధికారులు బాధ్యతాయుతమైన ఉద్యోగస్తులపైనే ఉందని మంత్రి తెలిపారు. నియోజకవర్గాల అభివృద్ధి కొరకు అధికారులు స్థానిక శాసనసభ్యుల సూచనలు తీసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**-సిఐటియు నాయకులు**



**టీ మీడియా, మే 10, రామకృష్ణాపూర్:**క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లోని సింగరేణి ఆర్కెపి సిహెచ్ పిలో ఫిట్ సెక్రటరీ ఆయుధాల శ్రీనివాస్, వృత్తి సంఘాల రాష్ట్ర నాయకులు పైళ్ళ ఆశన్న ఇరువురు కార్మికులను శనివారం కలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ ఈ నెల మే 20న జరిగే కార్మికుల సార్వత్రిక సమ్మెను సింగరేణి కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.11సంవత్సరలు కేంద్రంలో బిజెపి మోడీ సర్కార్ 29 కార్మిక చట్టాలను రద్దుచేస్తూ నాలుగు కోడ్స్ గా మార్చారని,వాటిని వ్యతిరేకిస్తూ కనీస వేతన చట్టం అమలును, 8గంటల పని దినం,ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణలకు వ్యతిరేకంగా జరుగు సార్వత్రిక సమ్మెలో రైతు మృతి సంఘాల వారితోపాటు అన్ని ప్రభుత్వ రంగ సంస్థల్లో జరుగు సమ్మెలలో సింగరేణిలోని ప్రతి కార్మికుడు పెద్ద ఎత్తున పాల్గొనాలని చెప్పారు. సింగరేణి సంస్థకి కొత్త బావులు కేటాయించాలని,వేలంపాట వేసే విధానం కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని,శ్రావణపల్లిని సింగరేణి సంస్థకే ఇవ్వాలని ,ఓపెన్ కాస్ట్ ల పేరుతో సింగరేణిని అమ్మితే సింగరేణి కార్మిక వర్గం తీవ్రంగా పోరాడుతుందని కేంద్ర ప్రభుత్వం వెంటనే సింగరేణి ప్రైవేటీకరణ ఆపాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకటస్వామి, రామగిరి రామస్వామి,వడ్లకొండ ఐలయ్య,కార్మికులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు పేరులోనే మహత్తు




**టీ మీడియా, మే 10 ,ఆత్మకూరు :**పొగాకు నియంత్రణ అంతర్జాతీయ అవార్డు గ్రహీత మాచన రఘునందన్ తనకు జన్మ ఇచ్చిన ఆత్మకూరు పేరు లో నే ఓ గొప్ప మహత్తు ఉన్నదని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్,పొగాకు నియంత్రణ అంతర్జాతీయ అవార్డు గ్రహీత మాచన రఘునందన్ అన్నారు. మే 11 ప్రపంచ మాతృ దినోత్సవం సందర్భంగా..శనివారం నాడు ఆయన టీ మీడియా తో ఫోన్ లో మాట్లాడుతూ.. యాభై ఏళ్ల క్రితం ఆత్మకూరు లో “ఎంగల్” వారి ఇంట పుట్టిన తన జన్మ.. అంతర్జాతీయ స్థాయిలో అవార్డు లతో సార్థకం అయ్యిందన్నారు. ఎంత గా ఖ్యాతి కలిగినా..ఆ..వచ్చిన క్రెడిట్ మొత్తం ఆత్మకూరు గాలి, ధూళి, మట్టి వే అని రఘునందన్ తన ఆత్మ సంతృప్తి ని వ్యక్తం చేశారు.ప్రతి తల్లి తమ కొడుకు ను చెడు అలవాట్లకు లోను కాకుండా.. చూడటమే గాక ఒక సైనికుడిగా మలచే ప్రయత్నం చేయాలని రఘునందన్ అభిలాష వ్యక్తం చేశారు. యువకులు కూడా గొప్ప ఆలోచన కలిగి కన్న వాళ్ళ పేరు,ఉన్న ఊరు కు పేరు తెచ్చేలా ఉన్నతి కోసం ఉత్తమ ఆలోచన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని రఘునందన్ సూచించారు.మే 30 న జెనీవా లో జరిగే ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ కార్యక్రమానికి భారత దేశం తరపున పాల్గొంటున్నట్టు రఘునందన్ చెప్పారు. చండీగఢ్ కు చెందిన రిసోర్స్ సెంటర్ ఫర్ టుబాకో కంట్రోల్ ఈ మేరకు తన పేరు ప్రతిపాదించినట్టు రఘునందన్ వివరించారు.

### కేసులు వెనక్కి తీసుకోపోతే

# ఫొటోలు మార్ఫింగ్

**మాజీ డైరెక్టర్‌పై కేసు నమోదు**




**టీ. మీడియా, మే10 ,బంజారాహిల్స్ :** మాజీ డైరెక్టర్ మోసాలకు సంబంధించి దాఖలైన కేసులను వెనక్కి తీసుకోకపోతే మార్ఫింగ్ ఫొటోలను సోషల్‌మీడియాలో విడుదల చేస్తానని బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు.విశ్వసనీయ సమాచారం ప్రకారం : బంజారాహిల్స్ రోడ్ నెం.12లోని ఎమ్మెల్యే కాలనీలో ఉన్న మేరీ సువర్ణ భూమి రిసార్ట్స్ సంస్థలో గతంలో డైరెక్టర్‌గా పనిచేసిన మంచాల సాయి సుధాకర్ సంస్థ నిధులను దుర్వినియోగం చేశారనే ఆరోపణలపై సంస్థ నిర్వాహకులు అతనిపై గతంలో కేసులు దాఖలు చేశారు. ఫలితంగా అతను అరెస్టై, కొంతకాలం జైల్లో గడిపాడు. దీంతో అతడు సంస్థపై కక్షను పెంచుకున్నాడు.జైలు నుంచి బయటకు వచ్చిన అనంతరం, సంస్థపై ప్రతీకార దాడిగా మార్ఫింగ్ ఫొటోలు సృష్టించి బ్లాక్‌మెయిల్ చేయడం ప్రారంభించాడు. తనపై ఉన్న కేసులను వెనక్కి తీసుకోకపోతే ఆ ఫొటోలను సోషల్‌మీడియాలో పోస్ట్ చేస్తానంటూ బెదిరింపులకు పాల్పడ్డాడు. ఈ నేపథ్యంలో, సంస్థ ప్రస్తుత డైరెక్టర్ శుక్రవారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సాయి సుధాకర్‌పై బీఎన్ఎస్ సెక్షన్లు 336(4), 79, 351(2), 49 కింద కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.